# శ్రమతో సేవ - సేవతో కైవల్యం


వ్యవస్థాపకులు: శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్       ఎడిటర్స్ : VAS ప్రసాద్, గర్రె సాయి సుబ్రహ్మణ్యం


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

శ్రీ సుబ్బరామయ్య సార్ జీవిత విధానం ద్వారా బోధించిన "శ్రమతో సేవ - సేవతో కైవల్యం" ను అనుసరించి మా జన్మలు ధన్యం గావించుటకు ఈ మాసపత్రికను ప్రారంభిస్తున్నాము. శ్రీ సుబ్బరామయ్య సార్ మనకందించిన అనుభవాలను, సాంగత్య స్మృతులను, సార్ ఆచరించి బోధించిన అమూల్య విషయాలను స్మరించుకొనుటకు, మహాత్ములు బోధించిన సత్సంగ, సద్గ్రంధ పఠనలకు ప్రేరణగా ఈ మా చిన్న సేవ.

గమనిక : ఎవరైనా ఈ మాగజైన్ లో తమ వ్యాసాలను, అనుభవాలను పంచుకోదలిచినవారు saimaster.sevatrust@gmail.com కు e-mail చేయగలరు

సంపుటి : 07
సంచిక : 9

**నేపథ్యం:**
**పతి సేవే పరమాత్మ సేవ**

మాఘ పౌర్ణమి
24 ఫిబ్రవరి, 2024

| | |
|---|---|
| పూజ్యశ్రీ సుబ్బరామయ్య సార్ పూజ | శ్రీ సుబ్బరామయ్య సార్ శ్రీ వెంకయ్యస్వామినే కాని తనను గురువుగా ఏనాడూ భావించలేదు, అలా వ్యవహరించలేదు. కానీ సార్ భక్తుల కోరిక మీద తమ భౌతిక జీవితంలో చివరి రెండు సంవత్సరాలు (2015, 2016 సం\|\|) పూజ చేసుకొనుటకు అనుమతినిచ్చారు. 2015 లో శ్రీ సార్ తో పాటు పూజ చేసుకొనుటకు అమ్మగారు అనుమతించకున్నను 2016 సం\|\| లో మాత్రం అమ్మగారు ఒప్పుకొన్నారు. ఇదంతా మన అదృష్టం! గురు దంపతులకు సాముహిక పూజ చేసుకొనే భాగ్యం లభించింది.<br>(సాముహిక పూజ ను చూసి అందరమూ ఆనందిద్దాము, తరిద్దాము!) |

# శ్రమతో సేవ - సేవతో కైవల్యం


వ్యవస్థాపకులు: శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్ ఎడిటర్స్ : VAS ప్రసాద్, గర్తి సాయి సుబ్రహ్మణ్యం


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దగ్గాస్వామి



అమ్మలగన్నయమ్మ, ముగురమ్మల మూలపుటమ్మ, చాల బె
ద్దమ్మ, సురారులమ్మ, కడుపారడి బుచ్చినయమ్మ, దన్నులో
నమ్మిన వేల్పుటమ్మల మనమ్ముల నుండెడి యమ్మ దుర్గ, మా
యమ్మ, కృపాబ్ధి ఇచ్చుట మహత్వ కవిత్వ పటుత్వ సంపదల్

# శ్రమతో సేవ - సేవతో కైవల్యం

వ్యవస్థాపకులు: శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్          ఎడిటర్స్ : VAS ప్రసాద్, గర్రె సాయి సుబ్రహ్మణ్యం




శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

## సంపాదకీయం

ఓం శ్రీ సాయిరాం

ఆధునిక యుగం గా భావింపబడే ఈ కాలంలో ఋషిదంపతులను దర్శించాలి అంటే గొలగమూడి లో వసించిన శ్రీ పెసల సుబ్బరామయ్య సార్, మరియు వారి ధర్మపత్ని పెసల శేషమ్మ (అమ్మగార్ల) లను దర్శిస్తే సరిపోతుంది అన్నట్లు గా శ్రీ సార్ - అమ్మ గార్ల జీవనము, సాంగత్యము, సన్నిధి ఉండేవి. ఇది ఎంత సహజంగా ఉండేది అంటే ఆ సాంగత్యంలో గడిపిన సుమారు 20 సంవత్సరాలు ప్రత్యేకముగా ఈ ఆలోచన లేక వారి కృప, అనుగ్రహంలో లీనమై వారిరివురు సమాధి అయిన కొన్ని సంవత్సరాల తరువాత తరచి చూచుకొంటే మాత్రమే తెలిసేటట్లు.


శ్రీ భరద్వాజ మాస్టారిని శ్రీ మహావిష్ణువుగా దర్శించి, వారి సాంగత్యం, సన్నిధి, సూచనలతో సాధన చేస్తూ, శ్రీ వెంకయ్య స్వామి సన్నిధి - సేవలతో పునీతమై, "నీ భక్తుల దాసుని కరుణించుము శ్రీ హరి" అన్న రీతి జీవించి సార్ శ్రీ మహావిష్ణువు కాగా, ప్రతి చిన్న విషయంలో శ్రీ సార్ ను అనుసరిస్తూ, సేవిస్తూ పుస్తక జ్ఞానము లేకనే సహజంగా పతి సేవను, (సార్ అమ్మగారు, అమ్మమ్మ గారు, వారి అమ్మగారు, అమ్మమ్మగారు, నాన్నగారు, అక్కిం వెంకట రామి రెడ్డి గారు, శ్రీ సార్ మొ ||) మొదలైన వారి చివరి రోజుల్లో వారి సేవను, సార్ చుట్టూ బెల్లం చుట్టూ ఈగల వలే నిరంతరం చేరే (నగేష్, ప్రసాద్, సాయి, శివరత్నం, వేణుగోపాల్ గారు, సాయి శివ, పాబోలు వెంకటేశ్వర్లు, హైదరాబాద్ వెంకటేశ్వర్లు, బట్టు, నారాయణ, శేషు, కిశోర్, సురేష్, సునీత, అమ్మలు మొ ||)


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

లెక్కలేనన్ని మంది పిల్లలలను తన పిల్లలుగా చూస్తూ **నేను - నాది మరచి వసుదైక కుటుంబముగా జీవించి** అమ్మగారు అత్యంత సాధారణత్వం తో కూడిన శ్రీ మహాలక్ష్మి అయ్యారు అనిపిస్తుంది.


"పతి సేవే పరమాత్మ సేవ" మొదటి భాగంలో అమ్మగారి చిన్ననాటి జీవనము, శ్రీ సార్ తో గృహస్తాశ్రమము స్వీకరించాక ఎలా అలవాటు లేని శ్రమతో కూడిన జీవనాన్ని ఎంతో సంతోషంగా స్వీకరించి - సార్ మాస్టారు - స్వామి సేవలోని కఠిన నియమాలకు ఎలా కష్ట - నష్టాలను ఓర్చి సహకరించారో, సార్ ను ఆశ్రయించిన ఎందరికో అమ్మగారి కృప - సార్ అనుగ్రహన్ని ఎలా సుగమం చేసిందో చూడవచ్చు. ఈ భాగంలో అమ్మగారితో సన్నిహితంగా మెలిగిన ఎందరో అనుభవములలో అమ్మగారి లోని సహజమైన సాధారణత్వముతో కూడిన దివ్యగుణాలు ఎలా ప్రస్ఫుటమయ్యాయో మనం చూడవచ్చు. శ్రీ సార్ సమాధి అనంతరం ఎన్నో అనుభవాలతో అమ్మగారికి వారి సమాధి పర్యంతం ఎలా చేయి పట్టుకు నడిపించారో మొదటి భాగంలోని అనుభవాలు ప్రస్ఫుటం చేయగా, ఈ ఋషి దంపతులు సన్నిధి, స్ఫూర్తిని అందుకుంటూ మన జీవనలను సార్ధకం చేసుకొనుటకు మార్గదర్శకత్వం ఈ రెండు భాగాలలో మనకు లభిస్తుంది.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

## భక్తుల అనుభవాలు

ఓం నారాయణ - ఆది నారాయణ

**నగేష్, బెంగళూరు ఇలా చెపుతున్నారు**

అమ్మగారు నాకు చాలా ఆత్మీయంగా ఉండేవారు. వారికి నేను ఎప్పుడైనా నమస్కారం పెట్టేటప్పుడు కాశీ అన్నపూర్ణాదేవిగా భావించేవాడిని. ఎన్నో విషయాలు నాతో ఆత్మీయంగా, చనువుగా చెప్పేవారు.

**అమ్మగారు చాలా పాత్రలు పోషించారు**

గురుపత్నిగా మాతో ఉండేటప్పుడు ఏ మాత్రం మొహమాటం లేకుండా చాలా స్పష్టంగా ఉండేవారు. ఉదాహరణకు ఏదైనా చిన్న పని చేస్తామని అడిగినప్పుడు ఒక టైమ్ చెబుతారు. ఆ టైమ్ కి కొంచం లేట్ గా వెళ్తే, చాలా సున్నితంగా "పర్వాలేదులే నగేష్! ఆ పని కిశోర్ చేస్తాడులే! లేదా ప్రసాద్ చేస్తాడులే!" అని చెప్పేవారు. **లేట్ గా వెళ్లినందుకు అది పనిష్మెంట్.** ఈ కాలానికి 100 సంవత్సరాల వెనక జీవించే మహిళలు ఎలా ఉండేవారో అలాంటి అమాయకత్వంతో , అదే సమయంలో ఒక రాజ్యానికి మహారాణిగా ఉండే నిర్వహణా సామర్థ్యంతో అమ్మగారు జీవించారు.


అమ్మగారు ఎటువంటి వ్యామోహాలకీ లోనవ్వని విధంగా అతీతంగా ఉండేవారు. ఏనాడు ఎవరి నుంచీ, ఏమీ ఆశించేవారు కాదు. చాలా విషయాల్లో అమ్మగారు సుబ్బరామయ్య సర్ సమ్మతి, వారి మనసులో ఏదైనా పని గురించి ఏం అనుకుంటున్నారో అని ఆలోచించి, అందుకు అనుగుణంగా మసులుకునేవారు. సార్ కు ఆరోగ్యం బాగోలేనప్పుడు పక్క ఉండే సత్సంగం


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

హాల్లోనికి కూడా రావడం మానేసారు. సార్ కోసం నిద్ర , ఆహారం అన్నీ కట్టుదిట్టం చేసుకున్నారు. ఏ పని చేసినా సార్ కు అది ఇబ్బంది చేస్తుందా? లేదా? అని ఆలోచించి నిర్ణయం తీసుకునేవారు

**అమ్మ గారి క్రమశిక్షణ**:

ఏదైనా కచ్చితంగా చేయాలంటే, అది ఏ టైమ్ కి చేయాలని చెప్పారో, అదే టైమ్‌కి చేసేవారు. ఎంత ఒంట్లో బాగోకపోయినా రాత్రి పడుకునే లోపల వండిన పాత్రలన్నీ కడిగిన తర్వాతే నిద్రకు ఉపక్రమించేవారు.

సార్ కి గానీ, శేషయ్యకు కానీ లేదా తనకైనా సరే మందులు వేసుకునేటప్పుడు, వేసేటప్పుడు గాని ఖచ్చితంగా ఆ టైమ్ కే వేసేవారు. ఎవ్వరికి ఎంత జీతం ఇవ్వాలో, ఎంత ఇచ్చారో ప్రతి విషయం లోనూ లెక్క రాసుకునేవారు.

**అమ్మగారి సాధారణత్వం** :

అమ్మగారికి బట్టల మీద గానీ, నగల మీద, ధనం పైన కానీ , కీర్తి మీద కాని ఏ మాత్రం వ్యామోహం లేదు. చాలా విషయాలు అమ్మగారికి అస్సలు తెలీవు, తెలుసుకోవడానికి కూడా ప్రయత్నించరు , ఆసక్తి చూపరు.


ఇప్పటి కాలానికీ ఉండే బట్టలు గానీ సౌకర్యవంతమైన పరిస్థితుల గురించి గానీ ఏ మాత్రం అవగాహన లేదు. వాటిపై ఉత్సుకత కూడా లేదు. ఉదాహరణకు అమ్మగారింట్లో సుమతి అక్క అమ్మగారి కోసం A.C. పెట్టించారు. అమ్మగారి దగ్గర A.C.ఉన్నా సరే, దాన్ని ఉపయోగించటం చాలా తక్కువ. A.C.on చేసినా సరే ఇంటిలో పెద్దగా తేడా ఉండేది కాదు . ఇటు పక్క


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

అటుపక్క తలుపులు ఓపెన్ చేసి ఉండటం వల్ల అది ఫ్రీగా వెళ్లిపోయేది. అమ్మగారికి చివరి రోజుల్లో మాత్రమే A.C. ఎక్కువగా వాడటం జరిగింది

అమ్మగారి ప్రక్క మీద చీమల బారు ఉన్నా సరే, ఆ విషయం నేను చెప్పిన తరువాత కూడా “ఆ పక్క నుంచి వెళ్లిపోతాలే“ అని చాలా మామూలుగా చెప్పి చీమల మందు ఇచ్చేవారు. అయినా మళ్ళీసారి వచ్చి చూసేటప్పుడు కొత్త చీమల లైన్ ఉండేది.

TV చూసేవారు, కానీ అది ఎప్పుడూ ఒకటే ఛానల్. ఆ టైమ్ కి ఏది వస్తే అదే చూస్తారు. అంతే గానీ ఏమి చూడాలి అనే విషయాల్లో ఆసక్తి ఉండదు.

**అమ్మగారి లీడర్షిప్** :


సార్ బాగోలేకుండా ఉన్నప్పటినుంది, సార్ ఎప్పుడు నియమిత కాలంలో చేసే పనులు అదే విధంగా అమ్మగారు జరిగేటట్టు చూసారు. ఉదాహరణకు హుండీ తీయడం, జీతాలు ఇవ్వటం ఖచ్చితంగా ఒకటో తారీకు వచ్చేటప్పటికీ జరిగేటట్లు, హుండీ తీయించి లెక్క పుస్తకంలో రాయించేవారు. ఒక్క రూపాయి కూడా ఎవరికీ బాకీ లేకుండా వెంటనే ఇచ్చేవారు. రూపాయి అయినా ఏ మాత్రం లేట్ చేయకుండా అది వెనక్కి ఇచ్చేంతవరకు విశ్రమించేవారు కారు. ఏదైనా విషయాల్లో మధ్యవర్తిగా తన ఆలోచన చెప్పాల్సినపుడు ఏమాత్రం సందేహం లేకుండా స్పష్టంగా సూటిగా మొహమాటం లేకుండా చెప్పేవారు- ఆ విషయానికి మరి తిరుగులేదు. పని చేసే వారిలో ఏదైనా లోపాలతో వారిని పంపించాల్సి వచ్చిన పరిస్థితులలో


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టార్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

కూడా వెళ్లిపోమని చెప్పేవారు కారు. నాతో ఆ విషయం చెపుతూ **"నగేష్! మనం వెళ్లమని ఈ రోజు పంపించేస్తే, వెంకయ్యస్వామి రేపు మనల్ని పంపిస్తారేమో! వాళ్ళే పోతారు. లేదా భగవంతుడే పంపించేస్తాడు"** అనే వారు.

**అమ్మగారి ప్రేమ :**

కొన్ని సార్లు కొంతమంది ద్వారా ఎన్ని ఇబ్బందులు ఎదురైనా వారు క్షమాపణ చెప్తే ఎంతో ప్రేమతో ఆదరించేవారు. అంతకుముందు చేసినవన్నీ పట్టించుకునే వారు కాదు. **వారి కోపం నీటి మీద రాతలాటిది.** కానీ కొత్తగా చూసేవారికి ఇబ్బందికరంగా ఉండేవి.

నాతో ఎన్నో సార్లు ఫోన్ చేసి, తిన్నావా? బాగున్నావా అని అడిగేవారు. చివరి సంవత్సరాల్లో కొన్ని రోజులపాటు రోజుకు మూడు సార్లు కూడా నాకోసం ఏదైనా తినడానికి దాచి పెట్టి ఇచ్చేవారు. శేషయ్యను పంపించి వెతికి మరీ తింటానికి పంపించేవారు. **ఒకసారి నేను నిద్రపోకుండా మరుసటి రోజు మధ్యాహ్నం వరకు పనిలో ఉంటే అమ్మగారికి సార్ కలలో కనిపించి అందరూ తిని అతను తినకుండా ఉంటే నాకు బాగోలేదు అని నా గురించి చెప్పారు.** అప్పుడు అమ్మగారు అతను బయట తినడు అనిచెప్తే, సార్ **"నువ్వు ఇస్తే తింటాడులే"** అని చెప్పారు. ఈ విషయం చెప్పి నన్ను పిలిపించి అన్నం పెట్టి తినమన్నారు. అప్పటినుంచి ఇంకా ఎక్కువ ప్రేమతో నేను తినేటట్లు పట్టించుకునేవారు.


అమ్మగారికి ఎంతో కృతజ్ఞుడిగా ఉంటాను. సార్‌కు నేను ఏదైనా చేయాలని అనుకున్నప్పుడు సార్ అనుమతితో పాటు, అమ్మ గారి అనుమతి తప్పనిసరి. అప్పుడు అమ్మగారు ప్రేమతో అంగీకరిచేవారు. ప్రతిసారి నాకు


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

అనుమతి ఇచ్చారు. ఒంటరిగా ఎన్నో సార్లు సార్ కు నేను పూజ చేసుకునే భాగ్యాన్ని కల్పించారు. ఇంకా చాలా అవకాశాలు ఇచ్చారు. ఆ అవకాశాలన్నింటినీ సద్వినియోగం చేసుకునేటట్టు గురుపత్నిగా నన్ను అనుగ్రహించారు.

ఎప్పుడైనా సరే అమ్మ గారికి తోడు కావాలంటే ముందు నాకు ఫోన్ చేసి రమ్మనేవారు. నేను వస్తాననే నమ్మకం ఉండేది. చివరికి అమ్మగారికి ఎంత ప్రేమ వచ్చిందంటే-సార్ వాళ్ళ పక్క రూమ్‌లోకి ఎవరైనా భక్తులు ఉండాలని వస్తే నాకు ఫోన్ చేసి ఆ వారం వస్తానో లేదో కనుక్కుని అడిగేవారు. నాకు తర్వాత ఈ విషయం తెలిసేది ముందు చెప్పేవారు కాదు. **అమ్మగారు ఎప్పటికీ నాకు దగ్గరగానే ఉంటారు, ఉన్నారు.**

**దమ్మపేట దారా నాగేశ్వరరావు గారు ఇలా చెప్తున్నారు:**


ప్రతి నెల నేను మూడు రోజులు స్వామి సన్నిధికి వచ్చి స్వామి సేవ చేసుకుంటాను. ఆయన ఉద్యోగం చేసేటప్పుడు ఒక్కొక్క నెల నేను రాలేక నా భార్యను స్వామి సన్నిధికి వెళ్ళమనేవారు. ఆమె వెళ్లినప్పుడు అమ్మగారు ఆమెకు అన్ని సదుపాయాలు అంటే వంట చేసుకోవటానికి గ్యాస్, గిన్నెలు ఇవ్వటం, బావిలోంచి నీళ్లు తోడుకోలేవు, కాబట్టి స్నానం చేయడానికి తమ బాత్రూంలు వాడుకోమనీ చెప్పేవారు. అందువలన నాగేశ్వరరావు గారు, అమ్మగారు అక్కడ చూసుకుంటారు, అని ఎంతో ధైర్యంగా తన భార్య ఒక్కరిని పంపించేవారు. నా భార్య అమ్మగారి గురించి **"కన్న కూతురు కన్నా ఎక్కువ ప్రేమగా చూసుకునేవారు. అలాంటి ప్రేమను మరలా పొందలేము"** అని చెపుతుంది.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

సార్ గారికి ఎక్కడ ఇబ్బంది అవుతుందని, రెస్ట్ లేకుండా పోతోందని చెప్పి అమ్మగారు అరిచే వారే గాని అమ్మగారి మనస్తత్వం తులసమ్మ లాగా ప్రేమగా ఉండేవారు. స్వామి దగ్గరికి వచ్చి ఎవరైనా స్వామిని ముట్టుకుంటారేమో అని అనిపిస్తే వారిని అరుస్తూ **"ఆయన మామూలు మనిషి అనుకున్నారా? ఆయన స్వామి"** అని అరిచి వాళ్ళని దూరంగా పెట్టేవారు. ఆ భక్తులే వంటశాలకు వచ్చినప్పుడు **వారికి ఏమేమి ఇష్టమో అవన్నీ పెట్టి ప్రేమతో పెట్టించేవారు. వడ్డించేవారు**. అలానే అమ్మగారు సార్ కు రెస్టు ఉండదేమో అని చెప్పి అరిచే వారే తప్ప ఏమాత్రం ద్వేషం ఉండేది కాదు. వారే మరలా కలిసినప్పుడు అమ్మగారు ఎంతో ప్రేమగా మాట్లాడేవారు. అమ్మగారు వారి బంధువుల కన్నా గురు బంధువులు అంటే ఎంతో ప్రేమగా చూస్తారు అనిపించేది అంతటి ప్రేమమూర్తి.

**నారాయణ గారు, గొలగమూడి, ఇలా చెప్తున్నారు :**

అమ్మగారు చాలా సాధారణంగా ఉండేవారు. అమ్మగారు సార్ దగ్గర పెరిగిన సుబ్బయ్య పెళ్లికి సాధారణ చీర కట్టుకున్నారు. అంతేకాకుండా తన సొంత కూతురు సుమతి పెళ్లికి కూడా చాలా సాధారణమైన చీర కట్టుకున్నారు. ఎలాంటి ఆడంబరము అంటే బంగారం లేకుండా, వేసుకోకుండానే పెళ్లి చేశారు. నాకు తెలిసి అమ్మగారు గొలగమూడి వచ్చిన దగ్గర నుండి ఏనాడు ఖరీదైన చీరలు గానీ ఆడంబరంగా బంగారం ధరించడం గాని నేను చూడలేదు. అమ్మగారికి వడ, బోండా అంటే ఇష్టం. ఇంకా ఎప్పుడు రుచి కోసం ప్రాకులాడటం అనేది లేదు.

# శ్రమతో సేవ - సేవతో కైవల్యం

వ్యవస్థాపకులు: శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్ ఎడిటర్స్ : VAS ప్రసాద్, గర్తి సాయి సుబ్రహ్మణ్యం



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దత్తాస్వామి

నేను రెండు మూడు లక్షలతో రేకులు వేసి కొత్త ఇల్లు కడదాం అనుకుంటున్నాను అని అమ్మగారికి చెప్పాను. అమ్మగారు ఏం కాదు నువ్వు గట్టి ఇల్లే కట్టు అని చెప్పారు. అమ్మగారు ఇలానే చెప్తారు, నా దగ్గర రెండు మూడు లక్షలు కంటే ఎక్కువ లేదు అని రేకుల ఇంటికే ప్లాన్ వేసి కడదాం అనుకున్నాను. నేను ఇల్లు కట్టేటప్పుడు అమ్మగారు పదివేల రూపాయలు కవర్లో పెట్టి ఇచ్చారు. పని ప్రారంభమైన తర్వాత మా తమ్ముడు వచ్చాడు. అదే సమయంలో వేణుగోపాల్ సార్ ఉంటే అమ్మగారు చెప్పిన విషయం చెప్పాను. వేణుగోపాల్ సార్ **'నువ్వు అమ్మగారు చెప్పినట్టు చేసేయి'** అని ప్రోత్సహించారు. తర్వాత ఆ ప్లాన్ ని పెంచి స్లాబ్ వేశాను. మొత్తం నిర్మాణం అంతా ఏ సమస్య లేకుండా 16 లక్షలతో పూర్తి అయిపోయింది.


నాకు అమ్మగారు, సార్ వాళ్ళ బంధువుల గురించి కూడా బాగా తెలుసు. అందువలన అమ్మగారి దగ్గరికి వెళ్ళినప్పుడు అమ్మగారు వాళ్ళ బంధువులు ఏం చేశారు? అనే విషయాలు చెబుతూ ఉంటే ఒక్కొక్కసారి టైం తెలిసేది కాదు. ఎప్పుడైనా అమ్మగారి దగ్గరికి వెళ్లి పొద్దున్నే టిఫిన్ చేసి ఇల్లు ఊడ్చేసి ఐదు నిమిషాల్లో వచ్చేద్దామనుకుంటే అమ్మగారు మాట్లాడుతూ ఉండేవాళ్లు. నేను అక్కడే కూర్చుంటే ఒకటి రెండు గంటలు అయిన తర్వాత గుర్తొచ్చి అమ్మగారు “మా పొలంలోకి వెళ్లాలి మనుషులు వచ్చి ఉంటారు” అంటే అమ్మగారు “నువ్వు లేకపోతే పని చేయరా! చేస్తారులే” అని చెప్పి చెప్పేవారు. వెళ్లి చూస్తే వాళ్ళు పనులు చేస్తూనే ఉండేవారు. ఒకసారి అమ్మగారి దగ్గరికి వచ్చి కూర్చొని వింటూ ఉంటే మధ్యలో అమ్మగారు ఇంటి దగ్గర ఏదో పని చేస్తున్నావ్ కదా


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

మర్చిపోయావేంటి? నువ్వు అక్కడికి వెళ్లి పని చూసుకో అని చెప్పి పంపేవారు. పొద్దున్నే వెళ్లి బయలుదేరి వాళ్ళని పిలిపించుకోవాలి అని చెప్పి అమ్మగారికి చెప్తే వాళ్ళు రారా ఇవాళ కాకపోతే రేపు వస్తారులే! అని చెప్పి ధైర్యం చెప్పేవారు.

అమ్మగారికి దెబ్బ తగిలి కోమాలోకి వెళ్లే రోజు ముందర రాత్రి అమ్మగారి దగ్గరికి వెళ్లి అమ్మగారితో మాట్లాడాను. తర్వాత రోజు పొద్దున్న కూడా అక్కడ సీతారాం గారి భార్య మోహినితో కోటేశ్వరరావు, నారాయణ రాలేదే ? వాళ్ళు ఊర్లో లేరా? అని నాలుగైదు సార్లు అడిగింది, అమ్మగారు. ఆ రోజు పొద్దున్నే మా తమ్ముడి పనిమీద నెల్లూరు వెళ్ళి స్టాంపుల పనిచేసుకొని మధ్యాహ్నం వస్తూ ఉంటే ఫోన్ చేశారు. ఇలా అమ్మగారికి బాత్రూంలో పడి దెబ్బ తగిలింది హాస్పిటల్లో చేర్పించడానికి తీసుకెళ్తున్నాము అని చెప్పారు. తర్వాత అమ్మగారికి హాస్పిటల్ నుంచి ఇంటికి తీసుకు వచ్చిన తర్వాత ఒక నర్సుని పెట్టి అమ్మగారిని చూసుకుంటున్నారు. ఒకరోజు అమ్మగారి దగ్గరికి వెళ్ళినప్పుడు అమ్మగారు నా చేయి పట్టుకున్నారు. ఎట్లా ఉంది ఏమైనా చెప్పండి, ఏమైనా చలి వేస్తోందా? అని అడిగాను. అమ్మగారు కళ్ళు మూసి ఒక రకమైన సైగ చేశారు, ఏమీ లేదులే అని. అది చూసి నర్సు పకపక నవ్వింది. ఇప్పటి దాకా ఎవరితోనో మాట్లాడట్లేదు, మీతోనే మాట్లాడింది, అని చెప్పింది. అదే అమ్మవారితో నా యొక్క చివరి మాటలు!

**శిరీష (సాయి సుబ్రహ్మణ్యం గారి భార్య), తిరుపతి ఇలా చెపుతున్నారు:**


సార్ సమాధి అయిన విషయం తెలిసిన తర్వాత మేము వెంబడే తిరువనంతపురం (కేరళ) నుండి బయలుదేరి గొలగమూడికి చేరుకున్నాం. నా


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

మనసులో నా భర్త (సాయి సుబ్రహ్మణ్యం గారు) సుబ్బరామయ్య సార్ లేరు అనే విషయాన్ని ఎలా తీసుకుంటారు అని చాలా భయపడుతున్నాను. సార్ యొక్క భౌతిక శరీరాన్ని వరండాలో పెట్టి ఉంచారు. అమ్మగారు సార్ కి ఎదురుగుండా ఇంట్లో కూర్చొని ఉన్నారు. మమ్మల్ని చూసిన తర్వాత అమ్మగారు నాతో "నగేష్ వండుకుంటాడో లేదో నువ్వు అతనిని వండుకోమని చెప్పు, సాయికి వండి పెట్టు. బాధపడకుండా చూసుకో" అని చెప్పారు. ఆ విషయం తరచి చూచుకుంటే ఆ సమయంలో కూడా అంతలాగా పట్టించుకొని చెప్పటం అమ్మగారికి మనందరి మీద చాలా ప్రేమ అని తెలుస్తుంది.

**శ్రీ రామకృష్ణ బట్టు, చెన్నై చెప్తున్నారు:**

శ్రీ రామకృష్ణ బట్టు, చెన్నై, ఇలా చెప్తున్నారు: అమ్మగారి దగ్గరి బంధువులలో ఒకరు అనారోగ్యం పాలయ్యారు. చాలా నెలలు గడిచినా ఆరోగ్యంలో ఇంప్రూవ్మెంట్ లేదు. ఒకరోజు అమ్మగారు నా ముందర వాళ్ళకి ఫోన్ చేసి "ఆయనకి స్వామి తగ్గిస్తాడా లేదో చీట్లు వేసి అడుగు" అంటున్నారు. అప్పుడు నేను "ఏమిటి... అమ్మగారు మరీ ఇంత అమాయకంగా ఉన్నారు. ఎవరైనా స్వామిని తగ్గించమని అడగాలి గానీ తగ్గుతుందా లేదా అని చీట్లు వేయమనటం ఏమిటి" అనుకున్నాను. కానీ వారం రోజుల తర్వాత ఆయన స్వర్గస్థులైనారు. అప్పుడు నాకు అమ్మగారికి ముందరే అన్ని విషయాలూ తెలుసా అని అనిపించింది.

గొలగమూడిలో ఒకసారి పాబోలు వెంకటేశ్వర్లు గారు నాతో మాట్లాడుతూ "అమ్మగారు ఈ రోజు సాయంత్రం 4:00 గంటలకు సుమతి అక్క



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దత్తాస్వామి

వాళ్ళ ఇంటి నుండి గొలగమూడి వస్తారు. మీకు వీలైతే అమ్మగారు వచ్చిన తర్వాత ఇల్లు ఊడ్చి పెట్టండి" అని అడిగారు. అమ్మగారికి సేవ చేసే భాగ్యం కలుగుతుందని నేను అలాగే అన్నాను. కానీ అమ్మగారు వచ్చేసరికి రాత్రి 7:00 అయింది. అప్పుడు అమ్మగారు నాతో మాట్లాడుతూ “నువ్వు ఊరు వెళ్ళాలి కదా! ఇప్పటికే లేట్ అయింది మరి నీకు ఇబ్బంది కదా!” అన్నారు. నేను "ఏం పర్వాలేదు అమ్మగారు. నేను వెళ్ళాల్సింది గుంటూరుకి. రాత్రి ఏ టైంకి వెళ్ళినా బస్సులు ఉంటాయి" అన్నాను. "బస్సులు ఉంటాయి కానీ ఆటోలు ఇక్కడి నుంచి నెల్లూరుకు వెళ్లడానికి దొరకవు కదా! అది ఆలోచించు" అన్నారు. ఇక్కడ నాకు బాగా ఆశ్చర్యం కలిగించిన విషయం ఏమిటంటే 'మన పని పూర్తి అయితే చాలు. ఎవరెట్లా పోతే మనకెందుకు' అనుకునే ప్రపంచంలో 'నా పని జరగకపోయినా ఫర్వాలేదు. వీడు క్షేమంగా గమ్యం చేరాలి' అనుకునేవాళ్లు ఎంతమంది ఉంటారు. అమ్మగారిలో నేను observe చేసిన ఈ సద్గుణం తర్వాత తర్వాత నా ప్రవర్తనను ఎంతగానో మార్చింది. ఆఫీసులో సైతం నా టీం సభ్యుల బాగోగులు పట్టించుకునేలా చేసి, నన్ను వాళ్లకి మరింత దగ్గరగా చేసింది.


ఇక మళ్ళీ జరిగిన విషయానికి వస్తే, నేను "ఏమీ ఫర్వాలేదు అమ్మగారు. నాకు అర్జెంటు ఏమి లేదు. అంతకైతే ఈ రోజు ఇక్కడే ఉండి, రేపు ఉదయం వెళ్తాను" అని చెప్పి అమ్మగారికి ఇల్లు ఊడ్చి, ట్యాంకులో నీళ్లు పట్టటం పూర్తి చేసిన తర్వాత రాత్రి 8:30ని||లకు గొలగమూడి ఆటో స్టాండ్ దగ్గరకు వెళ్తే ఆటోలు ఏవి కనబడలేదు. సరే "అంతా సార్ ఇచ్చానుసారం జరుగుతుంది" అనుకుని తిరిగి వచ్చి అన్నం వండే ప్రయత్నంలో ఉండగా, వేణుగోపాల్ సార్


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

గారి పెద్దబ్బాయి కనిపించి నాతో మాట్లాడుతూ "మా parents రాత్రి ఒంటి గంటకి ట్రైన్ లో నెల్లూరుకి వస్తారు. నేను తీసుకు రావటానికి కారులో వెళ్తున్నాను" అని చెప్పాడు. నేను ఆశ్చర్యానందాలతో "అట్లాగయితే నన్ను కూడా ఆ టైంకి తీసుకెళ్లగలవా" అంటే ఆయన వెంటనే ఒప్పుకున్నాడు. IRCTC app లో చూస్తే అదే టైంకి గుంటూరు వెళ్లే ట్రైన్ లో current reservation కూడా దొరికింది. దాంతో చక్కగా వేణుగోపాల్ సార్ వాళ్ళ పెద్దబ్బాయి సహాయంతో నెల్లూరు రైల్వేస్టేషన్ చేరుకొని నేను హాయిగా గుంటూరుకి ట్రైన్ రిజర్వేషన్ తో వెళ్ళగలిగాను. ఈ మొత్తం సంఘటనలో "అమ్మగారు సామాన్యుల్లాగా మన బాగోగులు చూసుకుంటారు, అంతే కాకుండా మనకు దైవ సహాయం అందేటట్లు చూస్తారు అనిపించింది. అమ్మగారు నా బాగోగులు చూసిన సన్నివేశం నన్ను నా ఆఫీస్ లో నా టీం సభ్యులతో మాట్లాడే విధానం, వారి బాగోగులు ఎక్కువగా చూడటం అనే విషయాలలో నన్ను ఎంతగానో మార్చేసింది".


ఇతరుల వస్తువుల మీద ఏ మాత్రం ఆశ వ్యామోహం ఉండేవి కావు. మొదట్లో నేను తెలీక fruits etc సైలెంట్ గా తీసుకెళ్ళి సార్ వాళ్ళ ఇంటిలో పెట్టేసి వస్తే, తిట్టి మరీ తిరిగి ఇచ్చారు. తర్వాతి కాలంలో కొంచం చనువు పెరిగాక అలాంటివి తీసుకు వెళ్ళినా సున్నితంగా తిరస్కరించి sai master నిలయం లో నివేదించమని, లేదా ధుని లో సమర్పించమని ఇచ్చేసేవారు. ఒక్కసారి మాత్రం మా పాప అన్నప్రాశన రోజున సార్ ఆశీస్సులు కోరి నేను నామం చేస్తూ స్వీట్ తీసుకెళితే సార్ స్వీకరించారు. అప్పుడు అమ్మగారిని కూడా


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

స్వీకరించమని అర్థిస్తే అమ్మగారు దయతో తీసుకుని శేషయ్య కి ఇచ్చేశారు గానీ తాము మాత్రం తినలేదు.

**ప్రసాద్ ఇలా చెప్తున్నాడు:**

2020 సంవత్సరం మార్చి నెలలో నాకు కొంచెం ఒంట్లో బాగాలేదు. అప్పటికే కరోనా వైరస్ లక్షణాలు విని ఉండటం వలన నాకు భయం వేసింది. కానీ సార్ చెప్పిన విషయాలు వ్రాసిన డైరీ చూస్తూ ఉంటే **"గొలగమూడి రావడమే వైద్యము"** అని చెప్పి ఉంది. ఆ మాటతో నేను ధైర్యం కూడా తెచ్చుకుని నేను గొలగమూడి స్వామి దర్శనానికి వెళ్లాను. గొలగమూడి వెళ్లి వచ్చిన తర్వాత నాకు జలుబు, జ్వరం వచ్చాయి. ఈ విషయం నేను శివరత్నం తో మాటల సందర్భంగా చెప్పాను. శివరత్నం అమ్మగారి దగ్గరకి వెళ్లినప్పుడు మాట్లాడుతూ ప్రసాద్ కి ఇలా జ్వరం వచ్చింది, అని చెప్పాడు. అమ్మగారు ఫోన్ చేయమని చెప్పి నాతో మాట్లాడుతూ "**నీకేం భయం లేదు, వెంకయ్య స్వామి ఉన్నాడు"** అని చెప్పారు. అంతే అదే నాకు మంత్రం అయింది. తరువాత రెండు రోజులకు జలుబు, జ్వరం తగ్గిపోయాయి. తర్వాత కోవిడ్ సమయంలో ఎప్పుడైనా సరే భయంగా ఉన్నా, జలుబు వస్తున్నట్లు ఉన్నా అమ్మగారు చెప్పిన మాటే తలుచుకుంటూ ఉండేవాణ్ణి. ఏ ఇబ్బంది లేకుండా నా ఆరోగ్యం కాపాడారు. **అమ్మగారి మాటే మంత్రము.**

**అమ్మగారి సహజాతి సహజమైన సాధారణత్వము గూర్చి శేషు కృష్ణ గారు చెన్నై ఇట్లా చెబుతున్నారు:**


శ్రీ అమ్మగారు శ్రీ సుబ్బరామయ్య గారిని పెళ్లి చేసుకున్నాక శ్రీ అమ్మ గారి జీవితం క్రొత్త పదంలోకి వెళ్ళినది. అమ్మగారు శ్రీ సార్ గారి సాంగత్యం వల్ల శ్రీ


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

భరద్వాజ మాస్టర్ గారిని, శ్రీ భగవాన్ వెంకయ్య స్వామి లాంటి మహనీయులను సందర్శించారు. మనము శ్రీ అనసూయ మాత, శ్రీ ఆనందమయి అమ్మలను చూడలేదు గాని వాళ్లు పెళ్లి అయ్యాక ప్రతి అడుగు, ఆలోచన భర్త వెంటనే ఉండేవి అని విన్నాము. అలాగే మన అమ్మగారు కూడా ఎప్పుడు శ్రీ సార్ కి నీడగా ఉండేవారు. ఎల్లప్పుడూ శ్రీ సార్ యొక్క ఆలోచన, సార్ కి ఎలా పరిచర్యలో చేస్తుండేవారు. శ్రీ సార్ కూడా అమ్మగారు యందు ఎంతో ప్రేమగా ఉండేవారు. అమ్మగారు ఎప్పుడూ కూడా తెలిసినంతవరకు అబద్ధాలు గాని, ముఖస్తుతి మాటలు గాని ఎప్పుడూ మాట్లాడేవారు కాదు. ఎప్పుడు కపటంగా మాట్లాడటం గాని, వాళ్ళను అనవసరంగా పొగడటం కానీ చేసేవారు కాదు.


శ్రీ సార్ దగ్గరికి వచ్చే పిల్లలను సొంత పిల్లలాగే చూసుకునేవారు. ముఖ్యంగా వాళ్లు భోజనం చేశారా, లేదా? ఏమి తిన్నారు? అని సహజమైన మాతృ ప్రేమతో చూసుకునేవారు. అమ్మగారు శ్రీ సార్ యొక్క ఆరోగ్యం పట్ల ప్రత్యేకమైన శ్రద్ధ కనబరిచేవారు. ఎప్పుడు శ్రీ సార్ కి ఏమి కావాలో చూసుకుంటు తను మాత్రం ఎప్పుడూ అకాలంలో తన అవసరాలు తీర్చుకునేవారు. ఇంకొక విషయం ఏమిటంటే శ్రీ సార్ స్వామి వారి ఆశ్రమంలో ఎన్ని సంవత్సరాలు పని చేసినా కూడా ఎప్పుడూ గాని, అమ్మగారు ప్రత్యేకమైన దర్శనం కోరడం గాని, ఇంకా ఇతర సౌకర్యాలు గాని, ప్రత్యేకతలు గాని కోరుకునే వారు కాదు. కొన్ని సంవత్సరాలు ప్రతి శనివారం రాత్రి 9 గంటల 30 నిమిషాల తర్వాత శ్రీ స్వామి ఆలయానికి వెళ్లి ఎంతో చివరగా నిలుచుని దర్శించుకునేవారు. ఎంత సహజమైన నిరాడంబరమో చెప్పలేము!


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

**విజయలక్ష్మి గారు (సాయి మాస్టర్ విద్యాలయంలో టీచర్) ఇలా చెప్తున్నారు:**


రోజు విడిచి రోజు నేను అమ్మగారి దగ్గరికి ఆరతి తర్వాత వెళ్లి 6:30 నుంచి 7:30 దాకా మాట్లాడేదాన్ని. ఒక్కొక్క రోజు వెళ్ళటం కుదరక పోతే అమ్మగారు శేషయ్య ని పంపించి రమ్మని కబురు చేసేవారు. అమ్మగారు ఎక్కువ భాగం తమ బంధు వర్గం గురించి, సుబ్బరామయ్య సార్ గారి గురించి ఎట్లా ఎన్ని ఇబ్బందులు పడిన విషయము వివరిస్తూ ఉండేవారు. అంతేకాకుండా శేషయ్యను ఎలా చూసుకుంటారా! అని చెప్పి ఆ బాధపడుతూ ఉండేవారు. అమ్మగారు అంతేకాకుండా 2022లో తమకు కరోనా వచ్చినప్పుడు, తన కన్నబిడ్డ కంటే ఎక్కువగా నగేష్ ఎలా చేశాడు, చూసుకున్నాడు అనే విషయం కూడా చెప్పేవారు. ఒక 20 రోజులు అమ్మగారితో అమ్మగారు నేను ఎలాగా వండుకుంటున్నాను కదా మీకు కూడా చేసి పెడతాను అని అంటే ఎందుకు ఏమీ అక్కర్లేదు అన్నారు అమ్మగారు. కానీ నేను ఎక్కువసార్లు అడిగేసరికి అలాగే చేయమన్నారు. నేను ఏమి చేస్తే అది తిని బాగుంది, రుచి బాగుంది అని చెప్పేవారు. ఎంకరేజ్ కూడా చేసినట్టు అనిపించేది. నాకు ఒకసారి శేషయ్యకి కొన్ని రోజులు టీ ఇచ్చాను. అమ్మగారు "నువ్వు ఏమి అనుకోవద్దు, శేషయ్యకు టీ ఇవ్వవద్దు" అని చెప్పి, "ఒకసారి అలవాటయితే మరలా మార్చడం కష్టం అవుతుంది" అని చెప్పారు. నేను మొట్టమొదట ఉదయం సాయిమాస్టర్ నిలయంలో మెట్ల క్రింద రూంలో ఉంటుంటే అమ్మగారు అది నీకు కంఫర్ట్ గా ఉండదు, నువ్వు ప్రసాదు వాళ్ళ ఇంట్లో ఉండు, అని చెప్పారు. నేను బ్రహ్మంగారి మఠం దగ్గర ఏదైనా ఒక ఇల్లు బాడుగకు తీసుకుందామా అనుకుంటే అమ్మగారు


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

అది స్వామికి, సార్ కి ఇద్దరికీ దగ్గరగా ఉండినట్లు ఉండదు. నువ్వు ప్రసాద్ వాళ్ళింట్లో ఉండు అని చెప్పారు. కాళ్ళకి నమస్కారం చేస్తూ ఉంటే వద్దనే వారు.

**దమ్మపేట మోహిని గారు (శ్రీ సీతారామయ్య గారి భార్యగారు) ఇలా చెప్పుతున్నారు:**

గురుదేవులు పెసల సుబ్బరామయ్య సార్ పాదపద్మములకు నమస్కరించి ఆయన ధర్మపత్ని శేషమ్మ గారితో మాకు గల అనుభవాలు ఇక్కడ ప్రస్తావించే అవకాశం లభించింది.


మా అబ్బాయి అజాగ్రత్త వల్ల మేము ఆస్తి అంతా పోగొట్టుకొని చాలా బాధలో ఉన్నాము. గొలగమూడిలో 40 రోజులు ఉందామని వెళ్ళాము. ఎప్పుడు సార్ ఆశ్రమంలో ఉందామని వెళ్ళాము. అక్కడికి వెళ్లిన తర్వాత అమ్మగారిని సార్ ని కలిసే వాళ్ళము. సార్ సమాధి అయిన తర్వాత సార్ సమాధికి నమస్కరించుకొని అమ్మవారిని కలవడానికి వెళ్లే దాన్ని. అలాగే అమ్మగారిని కలిసి అమ్మకు జరిగిన విషయం అంతా చెప్పాము. అమ్మ పిల్లాడు వచ్చాడా? అని అడిగారు. రాలేదమ్మా, నేను ఆయన సీతారాం గారు వచ్చాము అన్నాను. పిల్లాడి గురించి అడిగారు. వాడు హైదరాబాద్ వెళ్ళాడు. అమ్మ ఏదైనా జాబ్ చూసుకుంటాను అన్నాడు అని అమ్మతో చెప్పాను. అమ్మ పిల్లవాడు కూడా వచ్చి ఉండమను అన్నారు. నేను సరే అన్నాను. అయితే మీరు ఎప్పటి దాకా ఉంటారు అని అడిగారు. మేము వెళ్ళినది జులై 2022లో వెళ్ళాము. స్వామి ఆరాధన దాకా ఉండండి, అని అమ్మగారు అన్నారు. నేను వేణుగోపాల సార్ కి చెప్తాను అన్నారు. మేము వెళ్ళింది 40 రోజులకు అనుకొని, కానీ అమ్మ అన్నట్లుగానే


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

ఆరాధనదాకా ఉండిపోయాము.

అప్పుడే అమ్మకి మోకాళ్ళ నొప్పులకు మద్రాస్ డాక్టర్ గారిచే వైద్యం చేయించాలని సార్ యొక్క సేవకులు అనుకుంటున్నారు. అయితే ఎప్పుడు సార్ గురించి నాకు ఏదో ఒకటి చెప్తూ ఉండేవారు. సార్ ఉండగానే సార్ అమ్మతో "**నీకేమన్నా నేను లేకపోయినా నీకు అంతా మంచిగానే ఉంటుంది. నీవు చాలామంది ముసలి వాళ్లకు సేవ చేశావు**" అని చెప్పేవారు. అయినా **నాకు కాలు నొప్పులు ఎందుకు** అని అమ్మగారు సార్ ని అడిగితే సార్ "**కర్మ, కర్మ**" అనేవారుట. నేను వెంకయ్య స్వామిని కొలిచిన మీకే కర్మ, అయితే మాలాంటి వాళ్ళ పరిస్థితి ఏమిటో అమ్మ? అని అనుకునేదాన్ని. "**బాధపడకు మోహిని స్వామి దగ్గరకు వచ్చారుగా! అన్ని సమస్యలు తీరుతాయి**" అని అమ్మగారు భరోసా ఇచ్చేవారు. ఆ తర్వాత అమ్మకి కాళ్ళు నొప్పులు వైద్యం మద్రాస్ డాక్టర్ గారు ఆపరేషన్ చెయ్యాలని చెప్పారు. కానీ అమ్మ చెప్పారు నాకు ఆపరేషన్ కూడా చేయాలని, ఆపరేషన్ చేస్తే చాలా ఇబ్బంది అని అనేవారు. ఏమిటి ఇబ్బంది అమ్మ మీకు? అంటే నాకు, శేషయ్యకు (వాళ్ళ అబ్బాయికి) వంట చేయడమంటే ఎవరు చేస్తారో! అనేవారు. మీకు అభ్యంతరం లేకపోతే నేను చేస్తాను అనేదాన్ని. దానికి "**మీ సమస్యతో నీవు వచ్చావు, నాకు వంట చేయడం అంటే నీకు కుదురుతుందా?**" అని అమ్మగారు అనేవారు. చేస్తానమ్మా కుదురుతుంది లే, అని అంటే దానికి అమ్మగారు సరే అని అన్నారు.


తర్వాత డాక్టర్ గారు చెప్పినట్లు నేను, బెంగుళూరు నగేష్ గారు కలిసి కట్టువేసే వాళ్ళం. ఉదయమే అమ్మ దగ్గరికి వెళ్లి వంట చేసి పెట్టేదాన్ని, రాత్రి


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

పడుకునే దాన్ని. అమ్మకు సేవ చేయటంలో నాకు చాలా తృప్తిగా అనిపించేది. అమ్మగారికి మాత్రం మమ్మల్ని ఇబ్బంది పెడుతున్నారు అని అనుకునేవారు. **అలా మీరు అనుకోవద్దు, అమ్మ మీరు నా తల్లి అయితే నేను చేసుకోనా?** అని అనేదాన్ని. నేను రాత్రి 10:30 గం||లకు అమ్మ దగ్గరికి వెళ్లే దాన్ని రాత్రి అమ్మ దగ్గర పడుకునేదాన్ని.

అమ్మ ఎప్పుడు నిద్రలేవగానే బాబా గారి పటం దగ్గరికి వెళ్లి స్వామితో మాట్లాడేవారు. నేను లేచి చూసేసరికి మంచం మీద ఉండేవారు కాదు. వాష్ రూమ్ కి వెళ్లేవారేమో అని చూస్తే ఆ గదిలో దేవుని పటాల దగ్గర పడక కుర్చీలో కూర్చుని ఉండేవారు. బాబా గారు, వెంకయ్య స్వామి, భరద్వాజ గారి ఫోటోలు దగ్గర పడక కుర్చీలో పడుకునేవారు. మెలకువగా ఉంటే స్వామివారి వైపు ఫోటోలను చూస్తూ ఉండేవారు. ఒక్కోసారి తనలో తాను మాట్లాడుకునేవారు. అమ్మ అని పిలిస్తే నిన్ను కాదులే అనేవారు. ఒకరోజు అమ్మ నన్ను ఒక పెట్టెను తాకి నమస్కరించుకో అన్నారు. నేను అడక్కుండానే అమ్మ అలా ఎందుకు అన్నారో అనుకున్నాను. **స్వామివారి దుప్పట్లు ఉన్నాయి** అని చెప్పారు. స్వామి పటం దగ్గర చిన్న డబ్బాలో స్వామివారివి గోళ్లు, వెంట్రుకలు ఉన్నాయి అన్నారు. ఎప్పుడు ఇల్లు తుడిచినా అవి మాత్రం ముట్టుకోవద్దు అనేవారు. అందులో ఏమి ఉన్నాయి అని అమ్మని ఎప్పుడూ అడగలేదు. అమ్మగారే అవి స్వామివారి వస్తువులు అని చెప్పారు. అప్పటినుండి వాటిని నమస్కరించుకునేదాన్ని.


అమ్మకి ఎప్పుడూ వాళ్ళ అబ్బాయి శేషయ్య మీద బెంగగా ఉండేది. ఎక్కువగా ఆమెకు ఏదైనా అయితే ఎవరు చూస్తారు అనేవారు. సుమతి గారు


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టార్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

ఉన్నారుగా అనేదాన్ని. సుమతి అంటే వాళ్ళ అమ్మాయి. వాడు అక్కడ ఉండలేడు అనేవారు. ఎందుకమ్మా వాళ్ళ అక్కగారేగా అంటే వాడికి అలవాటు కాదు అనేవారు. ఎప్పుడు అమ్మకి వాళ్ళ అబ్బాయి గురించి దిగులు పడేవారు. అమ్మ మోకాళ్ళకి ఆయిల్ చేసి అరటి ఆకుతో కట్టు కట్టే దాన్ని. అలా సేవ చేసేటప్పుడు నాకు అమ్మకు సేవ చేయటం ఎంతో మహాభాగ్యం అనుకునేదాన్ని. అలా చేయటం నాకు ఈ రోజు వరకు కూడా ఒక తీపి జ్ఞాపకంగా మిగిలిపోయాయి. నా జీవితంలో ఒక్కోసారి అమ్మ నన్ను నిద్ర లేపకుండా వాష్ రూమ్ కి వెళ్లేవారు. అమ్మ కిచెన్ దగ్గరికి వెళ్లేసరికి నాకు మెలకువ వచ్చి లేచి, అమ్మని లేపచ్చు కదా నన్ను ? అని అనేదాన్ని. లేపాను మంచి నిద్రలో ఉన్నావు అనేవారు. తెల్లవారి నుండి ఒక కర్ర ముక్క పెట్టుకొని దానితో ఒకటి వేస్తే లేస్తాను అమ్మ అని చెప్పాను. అమ్మ దానికి పర్వాలేదు అనేవారు. ఎక్కువ శాతం నేను మెలుకువగా పడుకునేదాన్ని.


ఒక్కొక్కరోజు నేను వంట చేయటానికి ప్రదక్షిణలు చేసుకుని వచ్చేసరికి అమ్మ మూకిట్లో తాళింపు పెట్టి ఉంచేవారు. ఎందుకమ్మా నేను వస్తాను కదా అంటే, **అప్పుడప్పుడు నేను పని చేసుకోకపోతే సోమరితనం అలవాటే అవుతుంది**. **నాకు కాళ్లు కూడా సాగుతాయి** అని అమ్మగారు అనేవారు. ఒకరోజు అమ్మ నాతోటి నీతో పని చేయించుకుంటే నాకు మనసు ఒప్పుకోవడం లేదు అనేవారు. అలా అనుకోవద్దు నాకు మీకు సేవ చేస్తే శ్రమ అనిపించడం లేదు. నా తల్లిలాగే మిమ్మల్ని అనుకుంటున్నాను అనేదాన్ని. అలా కాదు కానీ నేను నీకు డబ్బులు ఇస్తాను తీసుకోవాలి అన్నారు. అలా కుదరదు నాకు వద్దు


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

అని చెప్పే దాన్ని. రోజూ ఈ అమ్మ ఈ సంభాషణ తీసుకొచ్చేవారు. నేను వద్దు అని చెప్పేదాన్ని.

ఒకరోజు అమ్మ సుబ్బరామయ్య సార్ నా కలలో కనిపించి **"ఊరికే సేవ చేయించుకోవద్దు"** అని అన్నారని చెప్పారు. సరే అమ్మ అయితే నేను డబ్బులు తీసుకుంటాను కానీ ఆశ్రమంలో హుండీలో వేస్తాను అని అన్నాను. అలా కుదరదు అన్నారు. నేను ఒప్పుకోలేదు. అమ్మ సార్ తో చెప్తే **"ఏంటి ఈ డబ్బులే వేయాలా కష్టపడి సంపాయించి అవి వేయమని"** అన్నారట. అదే మాట అమ్మ నాతో చెప్తే సరే అమ్మ అన్నాను.


నాకు అమ్మ ఒకరోజు ఒక పెట్టిలో నుండి ఐదు కవర్స్ ఉన్నాయి. అవి తీసి ఇవ్వు అన్నారు. సరే అని అవి తీశాను. వాటి మీద పేర్లు చదవమన్నారు. ఆ కవర్స్ మీద కోటి సార్, నారాయణ సార్, వెంకట్ పేరు, నా పేరు ఉన్నాయి. అందులో నీ కవరు ఇవ్వు అన్నారు. నా పేరు ఉన్న కవర్ తీసి అమ్మగారికి ఇచ్చాను. ఆ కవర్లో 5000 రూపాయలు ఉన్నాయి. అవి తీసి నా చేతికి ఇచ్చి తీసుకో అన్నారు. నేను 5000 రూపాయలు చూసి నిర్ఘాంత పోయాను. అంత డబ్బు ఎందుకు అమ్మ అన్నాను. అమ్మ ఒప్పుకోలేదు. నా మనస్సు కూడా ఒప్పుకోవడం లేదు. ఏం చేయాలా ఆలోచించుకోలేకపోయాను. ఇంతలోనే నాకే ఒక ఆలోచన వచ్చి అమ్మ నేను 2000 రూపాయలు ఇవ్వండి ఇప్పుడు. అందుకు అమ్మ ఒప్పుకోలేదు. అయితే నేను ఇప్పుడు 2000 రూపాయలు తీసుకుంటాను. మేము దమ్మపేట వెళ్లి వ్యాపారం చేస్తాను. అప్పుడు మీ చేతులు మీద తీసుకొని వ్యాపారంలో కలుపుకొని తీసుకుంటాము అన్నాను. నిజమేనా?


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

అన్నారు. నేనే వచ్చి అడిగి తీసుకుంటాను అని అమ్మకి నమ్మకంగా చెప్పాడు. నేను మళ్ళీ వ్యాపారం చేసాము. కానీ అమ్మ దగ్గర తీసుకుని చేయలేదు. మళ్ళీ మాకు నష్టమే వచ్చింది. అమ్మకు తెలుసు ఏమి జరిగేది అందుకే అలా అన్నారేమో అని అనుకున్నాను.

అమ్మకి ఆ తర్వాత నుండి కాళ్ల నొప్పులు కొరకు మద్రాస్ తీసుకు వెళ్లాలని డాక్టర్ గారు తీసుకు రమ్మన్నారని మద్రాసు తీసుకువెళ్లే దానికి డాక్టర్ గారి దగ్గర అపాయింట్మెంట్ తీసుకున్నారు. అమ్మ అప్పటి నుండి మరీ ఎక్కువగా బెంగ పెట్టుకున్నారు. శేషయ్య గురించి చాలా బాధపడేవారు నేను ఎలా వస్తాను, ఎలా ఉంటాను, నాకు ఏమైనా అయితే పిల్లాడి పరిస్థితి ఏమిటి? సార్ నాకు ఇలా అప్పజెప్పి వెళ్లిపోయారే అనేవారు. అమ్మగారు మళ్లీ కాసేపటికి సముదాయించుకుని ఈ వైద్యం నేను సరిగా నడవాలని కదా! అని ధైర్యం చెప్పుకొనే వారు. నాకు ఎక్కువగా ఎక్కడికీ వెళ్లాలని కాదు కానీ వెంకయ్య స్వామి గుడి దగ్గరికి వెళ్లి దర్శనం చేసుకుని, సార్ సమాధి దగ్గరికి వెళ్లి అభిషేకాలు చూస్తే చాలు అనేవారు. నేను కూడా అవునమ్మా అనేదాన్ని.

అలాగే నేను కాళ్లకు కట్టు, బెంగళూరు నగేష్ గారు కాళ్ళకి కాపడం పెట్టడం వల్ల మద్రాస్ డాక్టర్ గారు కాళ్లు చాలా బాగా ఇంప్రూవ్ అయినాయి. ఇక్కడకు తీసుకు వస్తే మిగిలిన వైద్యం మేము చేస్తాము అన్నారు. ఒకరోజు అమ్మ గారిని మద్రాస్ తీసుకు వెళ్ళటానికి సిద్ధం చేశారు. అంతకు ముందు అమ్మ లోపలి నుండి బయటికి రావటానికి చాలా టైం పట్టిందట. కాళ్లకి మర్దన, కట్టు వల్ల తనకు తాను నడిచి బయటకు వచ్చారు. సేవకులు కూడా చాలా

ఆశ్చర్యపోయారు. 10 రోజులు మద్రాస్ లో ఉన్న తర్వాత మళ్లీ గొలగమూడి తీసుకొచ్చారు.

అమ్మని మద్రాసు నుండి గొలగమూడి తీసుకు వచ్చిన తర్వాత అమ్మకు మళ్ళీ ముందులాగా కాళ్లకు మర్దన చేయుటకు అన్ని మందులు ఇచ్చారు. అవి సుమతి గారు ఎలా రాయాలో నాకు చెప్పారు. ఒకరోజు అమ్మకి (పాలతో పౌడర్ కలిపి మర్దన చేయాలి) మళ్ళీ కాళ్లకు 12 గంటలకు మందు రాయటం కోసం నేను అమ్మ దగ్గరికి వెళ్లాను. అమ్మ బాత్రూంలోకి వెళ్లారు. నేను పాలు పెట్టడానికి గ్యాస్ మీద గిన్నె పెట్టాను. ఈలోగా అమ్మని వంట గదిలో నుండి ఒకసారి తొంగి చూసాను. అమ్మ నిదానం వెళ్తున్నారు. నేను సరే అని సార్ పడుకునే మంచం దగ్గర కూర్చున్నాను. ఈ లోగా అమ్మ మూలుగు వినబడింది. నాకు ముందు ఏమీ అర్థం కాలేదు. వెంటనే లేచి బాత్రూం దగ్గరకు పరిగెత్తుకుని వెళ్లాను. ఇంకేముంది అమ్మ పడిపోయారు. విరోచనం అయ్యింది. కాలు ఒకవైపు, చేయి ఒకవైపు మాట రావడం లేదు. అమ్మ స్పృహలో లేరు. వెంటనే మా ఆయన గారికి ఫోన్ చేసి వెంటనే రండి అని ఫోన్ చేశాను. ఆ టైంలో ఆశ్రమంలో ఎవరూ లేరు. రాజమండ్రి నాగలక్ష్మి, నేను కలిసి అమ్మను ఇంట్లోకి తీసుకు వచ్చాము. ఈ లోగా వెంకట్ వచ్చాడు. అందరం కలిసి అమ్మని మంచం మీద తీసుకొచ్చాం. అమ్మను ఎంత పిలిచిన స్పృహలో లేరు. ఫోన్ చేస్తే వెంటనే వాళ్ళ అమ్మాయి వచ్చారు.


నెల్లూరు హాస్పిటల్ లో చేర్చారు. అమ్మకు ఆపరేషన్ చేయాలి అని డాక్టర్లు చెప్పారు. అమ్మకు ఆపరేషన్ చేయించారు. అమ్మని అప్పటి వరకు ఎవరి


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

సహాయం లేకుండా తన పనులు తాను చేసుకునే అమ్మ అలా నిర్జీవంగా ఉండటం తట్టుకోలేకపోయాను. అమ్మకి ఆపరేషన్ చేసిన తర్వాత మూడోరోజు అమ్మను చూడాలని నెల్లూరు వెళ్లాను. అమ్మని ఐసీయూలో ఉంచారు. విడతల వారీగా అందరూ వెళ్లి చూసి వస్తున్నారు. నేను కూడా వెళ్లాను. అమ్మను చూసి నేను ఏడ్చాను. జుట్టు అంతా తీసేసారు. ఒక్క నిమిషం అయ్యో ఎందుకే అలా అయ్యింది అని చాలా బాధ అనిపించింది. కాసేపు అమ్మని చూసి వచ్చాను. తర్వాత గొలగమూడి వచ్చాము. ఆ రోజు అంతా అమ్మ గురించి ఆలోచించాను.

ఆ రాత్రి అమ్మ కలలో కనిపించి **ఎందుకు అలా బాధ పడతావు? నేను చివటం అమ్మ లాగా ఉన్నాను!** అని అన్నారు. నాకు వెంటనే నిజమే కదా అమ్మ చివటం అమ్మ లాగా ఉన్నారు అనిపించింది. తరువాత రోజు సార్ సమాధికి అభిషేకం అయిన తర్వాత వేణుగోపాల్ సార్ విజయలక్ష్మి టీచర్ గారితో అన్నారు **"మనం తెలుసుకోలేకపోతున్నాను అమ్మ ఎవరు అని? అమ్మగారు కూడా ఒక అవధూత"** అన్నారు. దాని తర్వాత **"నేను చివటం అమ్మలాగానే ఉన్నాను"** అని అమ్మ నా కలలో చెప్పిన మాట చెప్పాను.


నెల రోజుల తర్వాత అమ్మను గొలగమూడి తీసుకొచ్చారు అలా మూడు నాలుగు నెలలు ఉన్నారు. **2022 ఫిబ్రవరి 11 వ తారీఖున** అమ్మ స్వామిలో ఐక్యమయ్యారు. ఆ రోజు నుండి ఈ రోజు వరకు సార్ సమాధి అభిషేకంతో పాటు అమ్మ సమాధికి కూడా అభిషేకాలు జరుగుతున్నాయి.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

**దమ్మపేట లక్ష్మి గారు అమ్మగారిలో దర్శించిన దివ్య గుణాల గురించి ఇలా చెప్తున్నారు:**

అమ్మగారు ఎప్పుడు తృప్తిగా ఉండటం! ఇతరులతో అన్ని విషయాలలోనూ కూడా పోల్చుకొని అసంతృప్తి పడకపోవడం! వారి బంధువులతో కానీ, వారి చుట్టూ ఉన్నవారితో గాని, ఇరుగుపొరుగు పరిచయస్తులతో గాని, వారి వద్దకు వచ్చిన సత్సంగ భక్తులతో గాని ఏ విషయంలోనూ అంటే వారి అబ్బాయి గురించి గానీ, డబ్బుల విషయం గానీ ఆస్తి అంతస్తులు, బంగారాలు, వస్త్రాలు వారి భర్త గారి గురించి గానీ అందరిలాగా ఇతరులతో పోల్చుకుని అసంతృప్తి పడడం వారిలో అసలు కనిపించదు. శ్రీ సార్ ఆరోగ్యము, వారి బాబును (శేషయ్యను) జాగ్రత్తగా చూడటం మాత్రమే వారి దృష్టిలో ప్రాధాన్యతగా కనిపిస్తుంది. సార్ వలే వారు అతి నిరాడంబరంగా ఉండేవారు. ఇంటిలోని వస్తువుల విషయంలో కానీ, వస్త్రాలు కానీ ఆభరణాలు కానీ అమ్మగారు నిరాడంబరంగానే ఉండేవారు. సార్ స్వయంగా చెప్పారు వ్రాశారు. మొట్ట మొదట్లో భరద్వాజ మాస్టర్ గారి దగ్గరికి వెళ్లి తిరిగి వచ్చినాక శ్రీ సార్ ప్రశాంతతగా ఉండటం అమ్మగారే గమనించి వారిని విద్యానగర్ వెళ్ళటానికి ప్రోత్సాహపరిచేవారు. స్వామి ఆదేశాలు కూడా ఆహార విషయంలో ఉప్పు, నూనె స్వయంగా వంట విషయంలో అమ్మగారే జాగ్రత్త వహించేవారు.


అమ్మగారి ఆశ్చర్యంగా ఎచ్చటకు వెళ్లలేదని, అవీ ఇవీ క్షేత్రాలు చూడ లేదని, బంధువుల ఇళ్లకు వెళ్ళటం కుదరట్లేదనీ సార్ నియమాల వల్లనే అనీ (మేము వెళ్లిన తర్వాత అంటే సుమారు 32 సంవత్సరాలు 1985 నుండి 2017 వరకు) ఏనాడు బాధపడలేదు. నిష్కపటంగా ఉండేది వారి మనస్తత్వం. లోపల


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

కోపం అవి పెట్టుకోకుండా, అహంకరించకుండా వారు పెద్దవారికి కూడా అంటే వారి అమ్మమ్మ గారు, అత్తగారు మొదలైన 8 - 9 మందికి పెద్దవయస్సులో ఓరిమితోటి సేవ చేసినట్లు వారే చెప్పారు. శ్రీ సార్ కు కూడా వారు చాలా అనుగుణంగా ఉండేవారు. అమ్మగారు ఏ బోధలు పుస్తకాలు ఎక్కువగా చదివేసి, చెప్పేసి హంగామా ఏమీ ఉండదు. పెద్దగా సాధనలాగా కనపడకున్నా వారిలో ఆచరణ పూర్వకంగా సుగుణాలు కనిపిస్తూ ఉంటాయి. శ్రీ సాయిమాస్టర్ నిలయంలోనూ, శ్రీ సార్ వద్దకు వచ్చే వారితోనూ కొందరిని ముఖ్యంగా సాయి, ప్రసాద్, నగేష్ మొదలైన వారిని ఎంతో జాగ్రత్తగా చూచేవారు. ప్రక్కన సాయికి వసతి ఏర్పాటు చేసేటప్పుడు కూడా మన ఇల్లు చిన్నది అయిపోతుంది అని అమ్మగారు ఆలోచించలేదు. ఆడవారము ఎవరము అట్లా ఉండలేము. పుస్తకాల చదువుకోవటం, వాటిలో విషయాలు చెప్పుకుంటూ ఉండటమే కానీ ఆచరణ శూన్యంగా ఉంటుంది. స్వార్థం వదిలి పెట్టము. త్యాగం చేయలేము. శ్రీ సార్ సాధనకు అమ్మగారు చాలా సహకరించారని చాలా స్పష్టంగా తెలుస్తుంది. మొదట్లో ఉదయం 6:00 గంటల నుంచి 9:00 గంటల వరకు కాలము, మనసు ఇచ్చేటప్పుడు గానీ, కలిచేడులో ఉండగానే గొలగమూడిలో నిద్ర చేయటంలో గానీ అమ్మగారు వారికి సహకరించటం, తర్వాత వారు కలిచేడులో ఇల్లు ఉన్నా దానిని వదిలేసి గొలగమూడికి వచ్చేయటం, గొలగమూడిలో నివాసంగా ఇల్లు సదుపాయాలు లేకపోయినా కోనేటి వద్ద పుల్లలు తెచ్చుకోవటం, నీళ్ళకి ఎన్నో ఇబ్బందులు పడినా శ్రీ వెంకయ్య స్వామి పట్ల ఎంతో విశ్వాసంతో సార్ ఆరోగ్యంగా ఉండటమే ప్రధానంగా భావించేవారు. వారికి సొంత సౌఖ్యాల కంటే



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దత్తాస్వామి

సార్ ఆరోగ్య విషయంలో గాని, సాయి ఆరోగ్య విషయంలో గానీ ఎంత విసిగించినా గానీ వారు మాత్రం ఎంతో ఓరిమితోనే ప్రవర్తించారు.



**సర్వమంగళ మాంగళ్యే శివే సర్వార్థ సాధికే |**
**శరణ్యే త్రంబకే దేవీ నారాయణి నమోస్తుతే ||**



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దత్తాస్వామి



పూజ్య శ్రీ శేషమ్మ తల్లి ఆరాధన ఫిబ్రవరి 11 ఆదివారం గొలగమూడి సద్గురు శ్రీ సుబ్బరామయ్య మహారాజ్ గారి సమాధి మందిరంలో రుద్రాభిషేకం తర్వాత అలంకరణ



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దత్తాస్వామి




**పూజ్య శ్రీ శేషమ్మ తల్లికి సామూహిక పూజ**


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ ధగ్గాస్వామి



**సద్గురు శ్రీ సుబ్బరామయ్య మహారాజ్ పాదుకలు**